## దరఖాస్తుల ఆహ్వానం

ఎదులాపురం, జూన్ 3 : 2024-25 విద్య తొమ్మిదో తరగతి పదో తరగతి చదివిన బీసీ విద్యార్థులు ఉపకార వేతనాల మంజూరుకు ఈపాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి కే రాజాలింగు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులు రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల చెందిన వారికి రూ.2 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు http//telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## ద్విచక్రవాహనాలు దగ్ధం

ఎదులాపురం, జూన్ 3 : పట్టణంలోని శివాజీ చౌక్‌లో ప్రమాదవశత్తు రెండు ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. మంగళవారం పట్టణానికి చెందిన విజయ్ కేతాన్ తన ఎలక్ట్రిక్ స్కూటీని శివాజీ చౌక్‌లో చించర హనుమాన్ ఆలయం ఎదుట పార్క్ చేశాడు. అదే సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా వాహనం నుంచి మంటలు చెలరేగి స్కూటీ కాలిపోయింది. ప్రమాదవశత్తు పక్కనే యాక్టివాకు మంటలు అంటుకోవడంతో అది కూడా పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు మంటలను అర్పేందుకు యత్నించినా, అప్పటికే రెండు స్కూటీలు పూర్తిగా కాలిబూడిదయ్యాయి.

## సంచార వాహనం ప్రారంభం

ఎదులాపురం, జూన్ 3 : గ్రామాల ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించడానికి సంచార వాహనం ప్రారంభించామని డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయ ఆవరణలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి, రాష్ట్ర ఎయిడ్స్ నివారణ విభాగం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాలతో సంచార వాహనం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ, సంచార వాహనంలో ఎన్‌సీడీ, టీబీ, హెచ్ఐవీ, సిఫిలిస్, ఆర్‌బీఎస్, బీపీ, హెచ్‌బీ, హెపటైటీస్ బీ,సీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారనాధికారి డాక్టర్ సుమలత, ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, ఎన్‌వీహెచ్ సీపీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగ సిబ్బంది, సూర్ ఎన్‌జీవో సిబ్బంది, ఎల్‌డబ్ల్యూఎస్ సిబ్బంది, మొబైల్ ఐసీటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి

ఇచ్చోడ, జూన్ 3 : వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. మంగళవారం మండలంలోని నర్సాపూర్(టీ) పీహెచ్‌సీలో ఆశ దినోత్సవ సమావేశం నిర్వహించారు. పీహెచ్‌సీలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాధన, డీఐవో శ్రీనివాస్, డీఎంవో అండ్ ఎన్‌సీడీ ఎం శ్రీధర్, డాక్టర్ హిమబిందు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

బేల, జూన్ 3 : ఆధార్ సేవా కేంద్రం లేక మండల వాసులు అనేక ఇబ్బందులు పడ్డారని, అందుకే మండల కేంద్రంలో ఆధార్ సేవ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తహసీల్దార్ రఘునాథ్ రావ్ అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని ఒక భవనంలో ఆధార్ సేవా కేంద్రాన్ని మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల ప్రజలు ఆధార్ సేవల కోసం మండల కేంద్రంలోనే తమ సమస్యలను పరిష్కరిచుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సాయి తేజా రెడ్డి, మీ సేవా నిర్వాకుడు అమోల్, నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూంలను అర్హులకు అందజేయాలి



కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నర్సాపూర్ వాసులు

నర్సాపూర్ (జీ), జూన్ 3 : మండల కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇండ్లను వెంటనే పూర్తిచేసి గ్రామంలో నిష్పక్షపాత సర్వే నిర్వహించి అర్హులైన పేదలకు అందజేయాలని నర్సాపూర్ వాసులు డిమాండ్ చేశారు. మంగళవారం నర్సాపూర్ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సెక్రటరీకి వినతి పత్రం ఇచ్చారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ కా కుండా మిగిలి ఉన్నాయని, మరోవైపు అనేక మంది పేదలు కిరాయి ఇండ్లలో ఉంటూ కూలీ చేస్తూ నివసిస్తున్నారన్నారు. వేలాది రూపాయలు కిరాయి చెల్లిస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే గ్రామంలో నిష్పక్షపాత సర్వే నిర్వహించి ఇండ్లను అర్హులైన పేదలకు అందజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ధర్నాకు చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ నర్సాపూర్ వాసులు సునీత, మల్లిక, రాణి, తదితరులు పాల్గొన్నారు.

## పది అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షకు ఏడుగురు గైర్హాజరు

నిర్మల్ చైన్‌గేట్, జూన్,3: పదోతరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో మొదటిరోజు 68 మంది విద్యార్థులకు 61 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. నిర్మల్ పట్టణంలోని సోమవార్‌పేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం పరీక్షలు జరిగాయి. పరీక్షా కేంద్రాన్ని డీఈవో, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ముడారపు పరమేశ్వర్ సందర్శించారు.

# భూభారతితో రైతు సమస్యలు పరిష్కారం

- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

లక్ష్మణచాంద/సోన్, జూన్ 3 : భూ భారతి ద్వారా రైతుల భూముల సమస్యలు పరిష్కారమవుతాయని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కనకాపూర్, అక్కాపూర్‌లో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడారు. రైతుల సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో రాధ, ఎంపీవో అమీర్‌ఖాన్, ఆర్ఐ నరేందర్ రెడ్డి తదితరులున్నారు. అలాగే, మండలంలోని పార్‌పెల్లి, కనకాపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.



లక్ష్మణచాంద: కనకాపూర్‌లో రైతులతో మాట్లాడుతున్న నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

## సభలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా



సదస్సులో దరఖాస్తు పరిశీలిస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఇచ్చోడ/నేరడిగొండ, జూన్ 3 : భూ సమస్యలు ఉన్న రైతులు, ప్రజలు రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం ఇచ్చోడ మండలంలోని ఆడెగాం(కే), మండలంలోని ఆరెపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో కలిసి దరఖాస్తులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లోని సదస్సుల్లో భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, కార్యదర్శి, ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

- ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్



రైతులు వివరాలు పరిశీలిస్తున్న ఉట్నూర్ సబ్ కలెక్టర్

ఇంద్రవెల్లి, జూన్ 3 : గ్రామాల్లో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం మండలంలోని ఏమాయికుంట, ధనోరా(బీ)గ్రామాల్లో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సులను ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ సందర్శించారు. రైతులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక్కడ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, తదితరులున్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులు

ఎదులాపురం/ముథోల్/దిలావర్‌పూర్/పెంబి/నర్సాపూర్ (జీ)/కుభీర్/తాంసి, జూన్ 3 : ఆదిలాబాద్ అర్బన్ మండలంలోని భుక్తాపూర్ రెవెన్యూ సదస్సులో, ముథోల్ మండలంలోని చింతకుంట, రాంటెక్ గ్రామాల్లో, దిలావర్‌పూర్ మండలంలోని సిర్గాపూర్, పెంబి మండలంలోని శెట్‌పల్లి, పస్పుల, నర్సాపూర్ (జీ)మండలంలోని దర్యాపూర్, నందన్, తాంసి మండలంలోని గిరిగామ, కుభీర్ మండలంలోని సౌన, సాంవ్లి గ్రామాల్లో మంగళవారం భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.

## అభివృద్ధిని విధ్వంసం చేస్తే ప్రజలు క్షమించరు

సోన్, జూన్ 3 : ప్రజలు, రైతుల బాగు కోసం స్వర్ణ నదిపై కోట్లాది రూపాయలతో చెక్‌డ్యాంలు నిర్మిస్తే ప్రస్తుత ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి వాటిని విధ్వంసం చేయిస్తున్నాడని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం సోన్ మండలంలోని సాకెర గ్రామంలోని చెక్‌డ్యాంను వరద ముప్పు పేరుతో విధ్వంసం చేసిన ప్రాంతాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ సుంచు శ్రీనివాస్, వినోద్‌కుమార్, నాయకులున్నారు.

## 30 వరకు జిల్లా అంతటా పోలీస్ యాక్ట్

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 3: శాంతి భద్రతల దృష్ట్యా జూన్ 30 వరకు జిల్లా అంతటా పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని నిర్మల్ ఎస్పీ డాక్టర్ జానకీ షర్మిల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీసు ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు నిర్వహించరాదని తెలిపారు. పోలీస్ యాక్ట్ నియమాలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

సారంగాపూర్, జూన్ 3 : మండలంలోని డ్యాంగపూర్ గ్రామ శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. నిర్మల్ పట్టణానికి చెందిన గుగ్లోత్ శశికాంత్, అతని తండ్రి పాల్సిరామ్, తల్లి శవంతబాయిలు స్కూటీపై ఆదిలాబాద్‌కు వెళ్తున్నారు. డ్యాంగపూర్ శివారులో ఉన్న కల్వర్టు వద్ద ఎదురుగా నిర్మల్ వస్తున్న టీఎస్ 01యూసీ 2832 అనే నంబర్ గల అశోక్ లేలాండ్ లారీ అజాగ్రత్తగా, అతివేగంగా వచ్చి స్కూటీకి ఢీకొట్టింది. దీంతో ముగ్గురు కింద పడిపోగా కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స కోసం నిర్మల్ ఏరియా దవాఖాకు తరలించారు. అతివేగంగా నడపిన లారీ డ్రైవర్ తిరుపతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రమాదవశాత్తు చెరువులోపడి బాలుడి మృతి

కుభీర్, జూన్ 3 : ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడిపోయి తొమ్మిదేళ్ల బాలుడు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, కుభీర్ పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని హల్ద గ్రామానికి చెందిన బాలుడు శేల్కే సాయినాథ్(9) మంగళవారం సాయంత్రం నలుగురు స్నేహితులతో కలిసి ఆడుకోవడానికి చెరువు వద్దకు వెళ్లాడు. అనంతరం అక్కడే బహిర్భూమికి వెళ్లారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో బురదమయంగా మారింది. అక్కడికి వెళ్లిన బాలుడు ప్రమాదవశాత్తు కాలు జారడంతో చెరువులో పడిపోయి నీటిలో మునిగి పోయాడు. మిగతా నలుగురు వచ్చి కుటుంబ సభ్యులకు విషయం తెలిపారు. చెరువులో బాలుడి శవం కనిపించడంతో కుభీర్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ కృష్ణారెడ్డి బాలుడి శవాన్ని బయటకు తీయించి పోస్టుమా ర్టం కోసం భైంసా ఏరియా దవాఖానకు తరలించారు. సంఘట నా స్థలంలో తల్లిదండ్రులు రోదన అందరిని కలిచివేయగా, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి

ఉట్నూర్, జూన్ 3 : ఐటీఐ కోర్సులో శిక్షణ కోఇసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రోడ్డా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశానికి అర్హులైన 10వ, 8వ తరగతిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 1/08/2025 నాటికి కనీసం 14సంవత్సరాల వయస్సు కలిగి ఉండాన్నారు. ఈనెల 21 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని, ఫీజు రూ.100చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్లాస్టిక్ రహిత బాసరగా తీర్చిదిద్దుదాం

బాసర, జూన్ 3 : బాసరను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుదామని ఈవో ప్రసాద్‌గౌడ్ అన్నారు. మంగళవారం బాసరలోని ఆయా దుకాణాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ వాడుతున్న వారికి నోటీసులను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కారోబార్ వాసవి, ఆపరేటర్ శ్రీను, సూపర్‌వైజర్ అల్లం సతీశ్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## భార్య మృతికి కారణమైన భర్త అరెస్ట్

ఎదులాపురం, జూన్ 3 : భార్య మృతికి కారణమైన భర్తను అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ ఫణిధర్ తెలిపారు. మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మే 30న బంగారిగూడలో వివాహిత సేపూర్వార్ ప్రవళిక ఐదు నెలల గర్భవతి. ఆమెకు గర్భస్రావం కోసం భర్త అయిన సేపూర్వార్ ప్రశాంత్ గుర్తు తెలియని మాత్రలు ఇచ్చాడు. ఆమెకు గర్భస్రావంపాటు అధికంగా రక్తస్రావం అవడంతో 31న హైదరాబాద్ చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. ఘటనకు కారణమైన భర్త ప్రశాంత్‌పై మృతురాలి సోదరుడు వెలిశాల రాజేష్ ఫిర్యాదు చేశాడు. ఈమేరకు ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.

## ట్రాక్టర్ కింద పడి యువకుడి మృతి

ముథోల్, జూన్ 3 : ముథోల్ మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామానికి చెందిన యువకుడు ప్రవీణ్ (28) మంగళవారం సాయంత్రం ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.. ఎడ్‌బిడ్ గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన చేనులో భూమిని చదును చేస్తుండగా ట్రాక్టర్ పైన కూర్చున్న ప్రవీణ్ ప్రమాదవశాత్తు కిందపడి రొటోవేటర్‌లో చిక్కుకున్నాడు. వెంటనే గమనించిన డ్రైవర్ బంద్ చేసి చూసేసరికి యువకుడు మృతి చెందాడు. ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు, స్థానికులు శవాన్ని తరలించడాన్ని అడ్డుకున్నారు. కుటుంబానికి న్యాయం జరిగిన తర్వాతే శవం పోస్టుమార్టం తరలించాలని పట్టుబట్టారు. ముథోల్ ఎస్ఐ పెర్సిస్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద తీరును స్థానికులకు అడిగి తెలుసుకున్నారు. మృతుని బంధువులు తమకు న్యాయం చేయాలని ఆందోళన చేశారు.

## గడ్డి దగ్ధం

ఉట్నూర్ రూరల్, జూన్ 3: మండలంలో ఛత్రునగర్ గ్రామంలోని రైతు ముజీబ్‌ఖాన్‌కు చెందిన డైయిరీ ఫాంలోని గడ్డి మంగళవారం ప్రమాదవశత్తు షార్ట్‌సర్క్యూట్‌తో నిప్పంటుకొని దగ్ధమైంది. మూడు ట్రాక్టర్ల కుటారు, 3వేల జొన్న చొప్ప కట్టలు, 200 గడ్డి కట్టలు ప్రమాదంలో దగ్ధమయ్యాయని బాధితుడు తెలిపాడు. సుమారు రెండు లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించిందని పేర్కొన్నాడు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాడు.

# హోంగార్డులకు ఆరోగ్య భద్రత కార్డులు అందజేత

- ఎస్పీ అఖిల్ మహాజన్

ఎదులాపురం, జూన్ 3 : పోలీసు వ్యవస్థలో దినసరి వేతనంతో విధులు నిర్వర్తించే హోంగార్డులకు చేయూతనందించాలనే ఉద్దేశంతో ఆరోగ్య భద్రత కార్డులు అందజేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌లో సభ్యులైన జిల్లా ప్రైవేటు వైద్యుల సహకారంతో మొట్టమొదటిసారిగా హోంగార్డులకు ఆరోగ్య భద్రత కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాలోని 240 హోంగార్డులు, వారి కుటుంబ సభ్యులకు జిల్లాలోని ప్రైవేటు దవాఖానల్లో కార్పొరేట్ వైద్యం రాయితీలో లభించనుందని తెలిపారు. ముఖ్యంగా ఓపీ సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకొచ్చిన జిల్లా ప్రైవేటు దవాఖాన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు వ్యవస్థలో హోంగార్డులు అతి తక్కువ జీతంతో నిత్యం పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ ఉంటారన్నారు. వారు తమ ఆరోగ్యంపై, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాలపై శ్రద్ధ వహిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, సీసీ కొండ రాజు, హోంగార్డు ఆర్ఐఎన్ చంద్రశేఖర్, జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ రమేశ్ పాల్గొన్నారు.

### సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

ఎదులాపురం, జూన్ 3 : అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఇటీవల ఇండియన్ సైబర్ కోఆర్డినేషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో నేషనల్ సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ వారు డిజిటల్ ఇన్వెస్టిగేషన్ అండ్ సైబర్ ఫోరెన్సిక్ అంశంలో దేశ రాజధాని ఢిల్లీలో వివిధ రాష్ట్రాల్లో సైబర్ క్రైమ్‌పై పనిచేసే పోలీసు సిబ్బందికి గత నెల



మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

19 నుంచి 30వ తేదీ వరకు 15 రోజులపాటు దేశంలోని పోలీసు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందిని ఆహ్వానించి, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. దేశంలోనే ఆదిలాబాద్ జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్ఠలను శిఖర స్థాయికి చేసినందుకు ప్రశంసించారు.

### క్రమశిక్షణతో ఉన్నత స్థానాలకు ఎదగాలి

ఎదులాపురం, జూన్ 3 : క్రమశిక్షణతో జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లాలోని చిన్నారులకు వేసవి కాలం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులను నిర్వహించి మంగళవారం ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 600 మంది విద్యార్థులు సమ్మర్ క్యాంపుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం ఎస్పీ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బీ సురేందర్ రావ్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐ సీహెచ్ కరుణాకర్ రావ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు డీ వెంకటి, టీ మురళి, రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

ఎదులాపురం, జూన్ 3 : కేఆర్‌కే కాలనీకి చెందిన వివాహిత అదృశ్యమైనట్లు మావల ఎస్ఐ పీ ప్రణయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు కేసు వివరాలను వెల్లడించారు. గత నెల 31న రాథోడ్ నరేశ్ భార్య దివ్య ఎక్కడికో వెళ్లిపోయిందన్నారు. దివ్య గతంలో ఆమె జుబైర్ హోటల్‌లో తర్వాత ఆమె మధుర హోటల్‌లో పని చేసేదన్నారు. పనికి వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు అన్నారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రాత్రి చోరీ.. ఉదయం అరెస్టు

ఎదులాపురం, జూన్ 3 : రాత్రి దొంగతనం జరుగగా ఉదయం దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్‌టౌన్ సీఐ బీ సునీల్ కుమార్ తెలిపారు. పట్టణంలోని సోనార్ గల్లీలో నివాసం ఉండే గాక్వాడ్ అనిత ఇంట్లో సోమవారం రాత్రి గుర్తుతెలియని దొంగ గ్యాస్ సిలిండర్, రూ.1000 నగదు దొంగతనమైంది. వారి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఠాకూర్ నర్సింలును తిరుపెల్లి వద్ద అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న మాజీ ఎంపీపీ

తాంసి, జూన్ 3 : అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని మాజీ ఎంపీపీ సురకుంటి మంజుల శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బండల నాగాపూర్, జామిడి గ్రామాల్లో పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసి అనంతరం నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బోథ్, జూన్ 3 : మండలంలోని పిప్పల్‌ధరి, కరాత్వాడ, కనుగుట్ట, కౌటా, సాంగ్వి గ్రామాల్లో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎంపీడీవో రమేశ్ మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

- ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్

ఇంద్రవెల్లి, జూన్ 3 : విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సాయన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ పాల్గొని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఉట్నూర్ డివిజన్‌లోని అన్ని మండలంలోని పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో మే5 నుంచి 31వరకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ మొగలి, ఎస్ఐ సాయన్న, పోలీసు సిబ్బంది సుజాత, చరణ్‌దాస్, దినేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

ఉట్నూర్ రూరల్/ దస్తురాబాద్/ సోన్/ కుంటాల/ ఇంద్రవెల్లి/నార్నూర్/ఖానాపూర్ రూరల్, జూన్ 3: ఎరువులు, విత్తనాలు విక్రయించే షాపులలో నకిలీ విత్తనాలు అమ్మితే షాపు లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని చెక్‌పోస్టు కొత్తగూడెం గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న రాయితీ జీలుగ, పెసర, కందుల విత్తనాలను రైతులకు అందించారు. దస్తురాబాద్ మండల కేద్రంలోని రైతువేదికలో రైతులకు సబ్సిడీపై జనుము విత్తనాలను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పంపిణీ చేశారు. సోన్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదిలాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రామ్ ప్రసాద్ రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో ముగ్గురు రైతులకు వరి, కంది, పెసర, విత్తనాలు అందజేశారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తనాలను మండల రైతులకు పంపిణీ చేశారు. గాదిగూడ మండల కేంద్రంలోని రైతువేదికలో కేవీకే యూనివర్సిటీ శాస్త్రవేత్త సునీల్ రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి రైతువేదికలో రైతులకు పప్పులు, వరి విత్తనాలను ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



ఉట్నూర్ రూరల్ : రైతుకు జీలుగ విత్తనాలు అందిసున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

## పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి

ఎదులాపురం, జూన్ 3 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా అమ్మ ఆదర్శ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలు అంశాలపై కలెక్టర్ రాజర్షి షా సమీక్షా నిర్వహించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎంఈవోలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం

ఎదులాపురం, జూన్ 3 : ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యమైనట్లు మావల ఎస్ఐ పీ ప్రణయ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని కేఆర్‌కే కాలనీకి చెందిన మానసికస్థితి సరిగా లేని మేదరి గోవిందమ్మ (27) గత నెల 31న ఎక్కడికో వెళ్లిందన్నారు. ఆమెతోపాటు ఇద్దరు కుమారులు ఉమా మహేశ్వర్(6), గోవర్ధన్ (16 నెలలు) ఉన్నారు. పరిసరాలు, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. తల్లి మాదం నర్మద ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

## యోగా ర్యాలీ

ఎదులాపురం, జూన్ 3 : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయూష్ ఆధ్వర్యంలో యోగాపై ర్యాలీ నిర్వహించారు. మంగళవారం రిమ్స్ నుంచి ప్రారంభమైన ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగాను ప్రపంచ వ్యాప్తం చేసిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీదని అన్నారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, ఆయూష్ ప్రోగ్రాం అధికారి ప్రతీల్ రాథోడ్, బీజేపీ నాయకులు ఆకుల ప్రవీణ్, రత్నాకర్ రెడ్డి, జోగు రవి, స్వామిరెడ్డి పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుడికి సన్మానం

బోథ్, జూన్ 3 : బోథ్‌లోని ఫ్రెండ్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సురేష్ వైద్యను మంగళవారం పట్టణ మోచీ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మోచీ సంఘం మండలాధ్యక్షుడు వీ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి రమేశ్, రవి, మహేశ్, రోహిత్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన గ్రీన్ ఇండియా చాలెంజ్ జిల్లా అధ్యక్షుడు



దిలావర్‌పూర్‌లో మొక్కలు నాటుతున్న జిల్లా అధ్యక్షులు

దిలావర్‌పూర్ జూన్ 3 : మాజీ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని దిలావర్‌పూర్ మండల కేంద్రంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ అశోక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటినారు. ఈ సందర్భంగా వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కలిసి మొక్కలు నాటి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ నర్సాపూర్(జీ)బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోడిశెట్టి సుదన్, మాజీ సర్పంచ్ సరిత, రాజు, అరుణ్, కొప్పుల శ్రీనివాస్, లక్ష్మణ్, నాయకులున్నారు.

## అంతర్జాతీయ సమ్మేళనంలో ఆర్జీయూకేటీ విద్యార్థులు



సమ్మేళనంలో పాల్గొన్న ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు

బాసర, జూన్ 3 : ఐఐటీ హైదరాబాద్‌లో వారం రోజులుగా జరిగిన స్పిక్ మెకే 10వ అంతర్జాతీయ సమ్మేళనంలో బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పాల్గొన్నారని ట్రిపుల్ ఐటీ వీసీ గోవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 35 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ సమ్మేళనంలో దేశ నలుమూలల నుంచి ఎంతో మంది కళాకారులకు విద్యార్థులు సహాయ వలంటీర్లుగా చేరి మన్ననలు పొందినట్లు తెలిపారు. వర్క్‌షాప్‌లో భాగంగా కథక్, కూచిపూడి, భరతనాట్యం, కర్ణాటక, సంగీతం, గోండు పెయింటింగ్ తదితరాలు నేర్చుకున్నామని విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శ్రావణ్, డాక్టర్ రాకేశ్‌రెడ్డి, లకుమదేవి, పూర్వ విద్యార్థులు శివబాలాజీ, వంశీకృష్ణ, రచన, మణికంఠ పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీ అధ్యాపకుడికి డాక్టరేట్




అధ్యాపకుడని అభినందిస్తున్న వీసీ

బాసర, జూన్ 3 : బాసర ఆర్జీయూ కేటీలో మ్యాథమెటిక్స్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న అధ్యాపకుడు జీ తిరుపతికి డాక్టరేట్ రావడంపై ట్రిపుల్ ఐటీ వైస్ చాన్స్‌లర్ గోవర్ధన్ మంగళవారం ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎ న్యూరికల్ స్టడీ ఆఫ్ బౌండరీ లేయర్ ఫ్లో ఆఫ్ హిట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ ఇన్ నాన్ న్యూలోనియన్ ఫ్లూయిడ్స్ ఓవర్ ఏ స్ట్రెచింగ్ షీట్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు గీతం యూనివర్సిటీ డాక్టరేట్‌తో ఆయనను గౌరవించినట్లు తెలిపారు. ఆయనను ఓఎస్‌డీ ప్రొఫెసర్ మురళీదర్శణ్, అధ్యాపకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
I, PREMALATHA ALUGUVELLI, W/o. THIRUPATHI REDDY ALUGUVELLI, H.No. 3-407/9-1, Hitech Colony, Road No-13, Near ACC Colony, Mancherial. I have changed my name from PREMALA ALUGUVELLI to PREMALATHA ALUGUVELLI.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677